21-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి వచ్చారు పిల్లలైన మిమ్మల్ని తమ సమానంగా అశరీరిగా చేయడానికి, ఎప్పుడైతే మీరు అశరీరిగా అవుతారో, అప్పుడు బాబాతో పాటు వెళ్లగలుగుతారు"

ప్రశ్న:- తండ్రి యొక్క ఏ ఆజ్ఞపై నడిచేవారు నిరంతర యోగులుగా అవ్వగలరు?

జవాబు:- తండ్రి యొక్క మొదటి ఆజ్ఞ ఏమిటంటే, పిల్లలూ, మీరు ఈ దేహాన్ని మర్చిపోవాలి. దీనిని మరచి స్వయాన్ని ఆత్మగా నిశ్చయం చేసుకున్నట్లయితే, తండ్రి స్మృతి నిరంతరం ఉంటుంది. సదా ఒకే పాఠాన్ని పక్కా చేసుకోండి, అదేమిటంటే - ఆత్మనైన నేను నిరాకారీ ప్రపంచ నివాసిని, దీనితో మీ దేహ-అహంకారం సమాప్తమైపోతుంది. బుద్ధిలో ఏ దేహధారి స్మృతి రాకపోతే నిరంతర యోగులుగా అవ్వగలరు.

గీతము:- మిమ్మల్ని పొంది మేము మొత్తం ప్రపంచాన్ని పొందాము... (తుమ్హే పాకే హమ్నే...)

ఓంశాంతి. ఇలా ఎవరన్నారు? ఆత్మ, ఓం అని చెప్పింది అనగా నేను శాంత స్వరూపాన్ని. ఇవన్నీ అర్థం చేసుకోవాల్సిన విషయాలు. మొట్టమొదట అయితే స్వయాన్ని ఆత్మగా నిశ్చయం చేసుకోండి. మొదట ఆత్మనైన నేను, ఆ తర్వాత ఈ శరీరం లభిస్తుంది. ఆత్మనైన నేను ఎవరి సంతానాన్ని? ఆ శాంతిసాగరుడు, జ్ఞానసాగరుడైన పరమపిత పరమాత్మ యొక్క సంతానాన్ని. వారు సదా శాంతిగా ఉంటారు. ఆత్మలమైన మనం ఒక శరీరాన్ని విడిచిపెట్టి ఇంకొకటి తీసుకుంటాము. పాత్రను అభినయిస్తాము. శివబాబా అయితే విచిత్రమైనవారు. ఆ ఆత్మకు తమ చిత్రం లేదు. మీకైతే మీ చిత్రము (శరీరము) ఉంది, మాట్లాడుతూ ఉంటారు. తండ్రి అంటారు, నేను సదా విచిత్రుడిని, బ్రహ్మ, విష్ణు, శంకరులు సూక్ష్మ చిత్రము కలవారు. నేను విచిత్రుడిని. ఆత్మలైన మీరు కూడా నాతో పాటు నిర్వాణధామంలో నివసించేటువంటివారు. విచిత్రుడైన బాబా కూర్చుని వినిపిస్తారు. ఆత్మలైన మీరు వింటారు. తండ్రి అంటారు, నన్ను స్మృతి చేయండి, ఇది దుఃఖధామము. మేము పతితులము అని అనడమైతే అంటారు. కానీ మమ్మల్ని ఇలా పతితంగా ఎవరు తయారుచేసారు? తండ్రి అయితే తయారుచేయలేదు కదా? మీరు మాతా-పిత... అని తండ్రికైతే మహిమ చేస్తారు. మీ నుండి ఏదైతే అపారమైన సుఖం లభిస్తుందో, దానిని భారతవాసులందరూ గుర్తు చేసుకుంటారు. సోదర భావం కదా. మళ్ళీ ఎప్పుడైతే దేహధారులుగా అవుతారో, అప్పుడు ప్రజాపిత బ్రహ్మ ద్వారా రచన జరుగుతుంది. ఆత్మ ఉన్నది అవినాశీ. కానీ పితృ భావం అనైతే అనరు. సన్యాసులు శివోహమ్, తతత్వమ్ లేక ఈశ్వరుడు సర్వవ్యాపి అని అంటారు, అలాగైతే అందరూ తండ్రులైపోతారు. ఇలా అయితే నియమ విరుద్ధం అవుతుంది. ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని తీసుకోవడానికి పిల్లలు పిలుస్తారు. కావున ఎప్పుడైతే ఇక్కడికి వస్తారో, అప్పుడు స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. మనం ఆత్మ, అంతేకానీ మనం పరమాత్మ అని కాదు. మనం ఆత్మ, పరమపిత పరమాత్మకు మనమంతా పిల్లలము, బ్రాహ్మణ-బ్రాహ్మణీలము. మీరంతా బ్రహ్మకు పిల్లలు మరియు శివబాబాకు మనవలు. అందరూ పరమపిత పరమాత్మను స్మృతి చేస్తారు. ఓ గాడ్ ఫాదర్ అని అంటారు, మళ్ళీ వారిని సర్వవ్యాపి అని అన్నట్లయితే వారసత్వం ఎక్కడి నుండి లభిస్తుంది. భక్తి మార్గంలో అందరూ భగవంతుడిని స్మృతి చేస్తారు. భగవంతుడు ఒక్కరే. మీరంతా భక్తులు. వధువులు అనేకులు, వరుడు లేక ప్రియుడు ఒక్కరే. వారు తండ్రి, మిగిలినవారంతా పిల్లలు, కావున ఇంకెవ్వరినీ స్మృతి చేయకండి. తండ్రి ఆజ్ఞ ఏమిటంటే, పిల్లలూ, మీరు ఈ దేహాన్ని కూడా స్మృతి చేయకూడదు. స్వయాన్ని ఆత్మగా భావించండి. నేను దుఃఖితుడను, భ్రష్టాచారిని అని ఆత్మనే అంటుంది. ఇక్కడ దైవీ రాజ్యమైతే లేదు. 5 వేల సంవత్సరాల క్రితం భారత్ లో లక్ష్మీ-నారాయణుల రాజ్యముండేది, యథా రాజా-రాణి తథా ప్రజ సదా సుఖమయంగా ఉండేవారు. అకాల మృత్యువులు జరిగేవి కాదు. చాలా కొద్దిమందే ఉండేవారు. మా భారత్ మొట్టమొదట స్వర్గంగా ఉండేది అని భారతవాసులంతా మర్చిపోయారు. హెవెన్లీ గాడ్ ఫాదర్ అని అంటారు కూడా. హెవెన్ అని మూలవతనాన్ని ఏమీ అనరు. ఇది గుర్తుంచుకోవాలి, నేను ఆత్మను, నిరాకారీ ప్రపంచం యొక్క నివాసిని, ఇంకే దేహధారి యొక్క స్మృతి రాకూడదు. దేహ-అహంకారాన్ని విడిచి స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయాలి. ఈ కుంభమేళా అని దేనినైతే అంటారో, అది మనోహరమైన సంగమయుగం యొక్క మేళా ఏమీ కాదు. కలియుగ అంతిమం మరియు సత్యయుగ ఆదిని సంగమం అని అంటారు. కలియుగం ఉన్నదే పతిత ప్రపంచము. ఒక్కరు కూడా పావనమైనవారు లేరు. మహాత్ములు కూడా ఉండి ఉండవచ్చు, కానీ పావనులైతే ఎవరూ లేరు. ఇది పతిత ప్రపంచము అని అందరూ అంటారు. పావనంగా అయ్యేందుకు కుంభమేళాకు వెళ్తారు, గంగలో స్నానం చేస్తారు అంటే తప్పకుండా పతితంగా ఉన్నట్లు. సాధు-సన్యాసులు మొదలైనవారంతా పావనంగా అయ్యేందుకు

వెళ్లారు. తండ్రి అంటారు, ఎప్పుడైతే చాలా భ్రష్టాచారం జరుగుతుందో, అప్పుడు నేను వస్తాను. మనుష్యులు చాలా దుఃఖితులుగా అయిపోతారు. నేను వచ్చి వీరందరినీ ఉద్ధరిస్తాను. అహల్యలు, వేశ్యలు, సాధువులు, గురువులు మొదలైన వారినీ ఉద్ధరించేందుకు వస్తాను ఎందుకంటే వారు పావనాత్మలు కారు. పతిత ప్రపంచంలో ఎవ్వరూ పావనంగా లేరు. పావన ప్రపంచంలో మళ్ళీ పతితులు ఎవరూ ఉండరు. నియమం లేదు. సాధువులు స్వయాన్ని మహాన్ ఆత్మలుగా ఎక్కడ భావిస్తారు, వారైతే స్వయాన్ని పరమాత్మగా భావిస్తారు. శివోహమ్ అని అంటారు. ప్రాచీన మహాత్ములు మొదలైనవారు అనేవారు, పరమాత్మ అనంతుడు, ఆ రచయిత మరియు వారి రచన అనంతమైనది అని. మరి అలా అయితే నిర్వాణధామానికి ఎలా తీసుకువెళ్తారు. భారత్ జీవన్ముక్త్ గా ఉండేదని వారికి తెలియనే తెలియదు. ఆ సమయంలో ఇంకే ధర్మము ఉండేది కాదు. కేవలం సూర్యవంశీయులు మరియు చంద్రవంశీయులు ఉండేవారు. ఆ తర్వాత సూర్యవంశీయులు మారి చంద్రవంశీయులుగా అయ్యారు. పునర్జన్మలలోకైతే వస్తారు కదా. 84 పునర్జన్మలను తీసుకుంటారు, అంతేకానీ 84 లక్షలు కాదు. ఇది చాలా పెద్ద వ్యర్థ ప్రలాపము. బ్రహ్మ పగలు మరియు బ్రహ్మ రాత్రి అన్నట్లయితే 84 పునర్జన్మలు కావాలి కదా. తండ్రి కూర్చుని అర్థం చేయిస్తున్నారు, ఇప్పుడు ఎవ్వరినీ స్మృతి చేయకండి. ఆత్మనైన నేను అతి ప్రియమైన పరమపిత పరమాత్మ యొక్క సంతానాన్ని. అందరూ పరమాత్ముని రూపాలు అని కాదు. ఇది అసంభవము. ఇదే ఏకైక పొరపాటు. తండ్రి ఒక్కరే, మిగిలినవారంతా పిల్లలు. ఆత్మలందరూ సోదరులు. మళ్ళీ ఎప్పుడైతే శరీరంలోకి వస్తారో, అప్పుడు ప్రజాపిత బ్రహ్మను గ్రేట్-గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అంటారు కదా. మొట్టమొదట బ్రాహ్మణులు ఉంటారు. భారత్ లో విరాట రూపాన్ని కూడా చూపిస్తారు. బ్రాహ్మణులు పిలక వంటివారు, భగవంతునికి ఉన్నతోన్నతమైన సంతానము. ఇప్పుడు మీరు ఈశ్వరీయ సంతానంగా అయ్యారు. శివబాబాకు మనవళ్ళు మరియు మనవరాళ్ళు మరియు ప్రజాపిత బ్రహ్మకు పిల్లలు. ఆత్మలందరూ శివబాబా పిల్లలే. మీరు వారసత్వాన్ని శివబాబా నుండి తీసుకుంటున్నారు. శివబాబా జోలిని నింపేవారు మరియు ఖాళీ చేసేది మాయ. పతిత-పావన సీతారామ అని పాడుతారు కూడా. కానీ మనుష్యుల బుద్ధిలో త్రేతా యొక్క సీతా-రాములున్నారు. సత్య-త్రేతా యుగాలు సుఖధామము అని పిల్లలైన మీకు తెలుసు. అక్కడ దుఃఖం యొక్క నామ రూపాలు కూడా ఉండవు. పతిత-పావనుడు, సర్వుల తండ్రి ఒక్కరే. ఇక్కడైతే హనుమంతుని మందిరాలకు కూడా వెళ్ళి, త్వమేవ మాతాశ్చ పితా... అని అంటారు, అది ఎలా అవుతుంది. సర్వుల సద్గతిదాత, పతిత-పావనుడు ఒక్కరే. వారే జ్ఞాన సాగరుడు. ఆ సాగరం నుండి ఏవైతే నదులు వెలువడుతాయో, అవి కేవలం నీరు మాత్రమే. నీరు అయితే పతిత-పావని అవ్వజాలదు. నీటిలో స్నానం చేయడంతో పావనంగా అయి ముక్తిని పొందుతారని ఏ ఖండంలోనూ ఇలా అనరు. ఇదైతే జరగజాలదు. ఒకటి ముక్తి, రెండవది జీవన్ముక్తి. సద్గతి లేక జీవన్ముక్తి దాత ఒక్కరే. ఇది పతిత ప్రపంచము. 5 వేల సంవత్సరాల క్రితం భారత్ లో లక్ష్మీ-నారాయణుల రాజ్యముండేదని, ఇతర ఏ ఖండము ఉండేది కాదని భారతవాసులకు తెలుసు. 5 వేల సంవత్సరాల విషయాన్ని మీరు మర్చిపోయారు. ఆ తర్వాత మళ్ళీ వేరే-వేరే ఖండాలు వస్తాయి. ఇప్పుడు ఎంతగానో వృద్ధి చెందింది. చూడండి పిల్లలూ, ఇది ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి - వినేటప్పుడు ఎప్పుడూ ఈ దాదా లేక బ్రహ్మ చెప్తున్నారని భావించకండి. శివబాబా, ఎవరైతే సర్వుల రచయితనో, వారు కూర్చుని రచన యొక్క రహస్యాన్ని అర్థం చేయిస్తారు. పరమాత్మ అనంతుడు, మాకు వారి గురించి తెలియదు అని ఋషులు, మునులు అందరూ అంటూ వచ్చారు. బ్రాహ్మణులైన మీరే ఆస్తికులు, బాబా తమ మరియు రచన యొక్క జ్ఞానాన్ని మాకు ఇస్తున్నారని మీరు నిశ్చయం చేసుకుంటారు. త్రికాలదర్శులుగా చేస్తారు. ఋషులు-మునులు మొదలైనవారు ఎవ్వరూ త్రికాలదర్శులు కారు. తండ్రి అంటారు - దేవీ-దేవతలు కూడా త్రికాలదర్శులు కారు. కేవలం బ్రాహ్మణులే త్రికాలదర్శులు. ఇది బ్రాహ్మణుల పిలక. బ్రాహ్మణుల ద్వారా కొత్త రచన జరుగుతుంది. మీరు అందరికన్నా ఉత్తమమైనవారు. మీరు తండ్రి శ్రీమతంపై భారత్ ను శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా తయారుచేస్తారు. శ్రీమతము భగవంతునిది, కృష్ణునిది కాదు. కృష్ణుడు పతిత-పావనుడు కాదు. పతితపావనుడు ఒక్కరే. వారు అందరికీ తండ్రి. ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి - ఆత్మలమైన మనం ఈ ఇంద్రియాల ద్వారా వింటాము. ఆత్మాభిమాని భవ. నేను ఆత్మలకు జ్ఞానాన్ని ఇస్తాను, అందుకే జ్ఞాన అంజనాన్ని సద్గురువు ఇచ్చారు... అని అంటూ ఉంటారు. పతిత-పావనుడు, సద్గతిదాత వారే. పిల్లలకు తండ్రి జన్మనిస్తారు, టీచరుగా అయి చదివిస్తారు, తర్వాత గురువుగా అయి సద్గతినిస్తారు. సద్గతిలోకి తీసుకువెళ్ళే సద్గతిదాత ఒక్క తండ్రి మాత్రమే. పిల్లలైన మీరు కొత్త ప్రపంచంలోకి వెళ్ళేందుకు అనగా మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు ఈ చదువును చదువుకుంటున్నారు. ఇప్పుడు ఈ పతిత మనుష్య సృష్టి సమాప్తమై దైవీ ప్రపంచంగా అవ్వనున్నది. ఇప్పుడు దేవతలను పూజిస్తున్నారు కానీ మేము తప్పకుండా దేవీ-దేవతా ధర్మానికి చెందినవారిమే అనేది తెలియదు, ఎవరిని పూజిస్తే, వారిది ఆ ధర్మము అని అంటారు కదా. భారతవాసులదైతే ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము, అది స్వర్గముగా ఉండేది. మనుష్యులు 84 లక్షల జన్మలు తీసుకుంటారని ఇప్పుడు అంటారు. అందరూ అన్ని తీసుకుంటారా? ఇన్ని లక్షల జన్మలు తీసుకోవాలంటే, దానికోసం చాలా పెద్ద కల్పం కావాలి.

ఇది కూడా డ్రామానుసారంగా ఆట తయారై ఉంది. ఏదైతే గతించిందో, అది డ్రామా. మూలవతనం, సూక్ష్మవతనం గురించి కూడా పిల్లలైన మీకే తెలుసు. మీరు స్వదర్శన చక్రధారులు. వారు విష్ణువును స్వదర్శన చక్రధారి అని అంటారు. తండ్రి అర్థం చేయిస్తారు - విష్ణువు యొక్క రెండు రూపాలైన లక్ష్మీ-నారాయణులు స్వదర్శన చక్రధారులు కారు. స్వదర్శన చక్రధారులు బ్రాహ్మణులైన మీరు. ఎంత తేడా ఉంది. కృష్ణునికి స్వదర్శన చక్రం ఉండేదని, యుద్ధ మైదానంలో చక్రాన్ని తిప్పారని, అప్పుడు కౌరవులు హతమార్చబడ్డారని వారంటారు. కానీ దేవతలు ఎప్పుడైనా హింస చేస్తారా. వారైతే డబుల్ అహింసకులు. వారిలో వికారాలూ లేవు, యుద్ధమూ చేయరు. అన్నింటికన్నా పెద్ద హింస, ఒకరికొకరు విషాన్ని తాగించడము, కామ ఖడ్గాన్ని ఉపయోగించడము. దీని వలన ఆదిమధ్యాంతాలు దుఃఖాన్ని అనుభవిస్తూ వచ్చారు. సత్యయుగంలో కామ ఖడ్గము కొనసాగదు. నిర్వికారీ రాజ్యం ఉండేది. సర్వ గుణ సంపన్నులుగా, మర్యాదా పురుషోత్తములుగా ఉండేవారు. హింస ఉండేది కాదు. ఈ సమయంలో రావణ రాజ్యం ఉంది. 5 వికారాలు సర్వవ్యాపకంగా ఉన్నాయి కానీ వారేమో పరమాత్మను సర్వవ్యాపి అని అంటారు. ఈ సైన్స్ ద్వారా విమానాలు మొదలైనవి ఏవైతే వెలువడ్డాయో, అవి ఈ 100 సంవత్సరాల లోపే తయారయ్యాయి - ఇవన్నీ దేని కోసము? ఇప్పుడు వీటి ట్రయల్ జరుగుతూ ఉంది. ఈ వస్తువులన్నీ మళ్ళీ భవిష్యత్తులో ఉపయోగపడనున్నాయి. వీటి ద్వారా ఇప్పుడు అంతా వినాశనమైపోతుంది. తర్వాత ఇవి సుఖానికి ఉపయోగపడతాయి. ఇక్కడైతే సుఖం కూడా ఉంది, అలాగే దుఃఖం కూడా ఉంది. దీనినే మాయ ఆర్భాటము అని అంటారు. వినాశనం జరుగుతుంది అంటే మంచిదే కదా. పతిత-పావనా రండి అని అంటారు కూడా - వచ్చి ఏం చేయను? బాబా, మళ్ళీ స్వర్గాన్ని స్థాపన చేయండి, తద్వారా మేము సుఖాన్ని పొందుతాము. బాబా అర్థం చేయిస్తారు - పిల్లలూ, ఈ ఆట తయారుచేయబడి ఉంది. తండ్రి సుఖధామాన్ని రచిస్తారు - రావణుడు మళ్ళీ దుఃఖధామంగా చేస్తాడు. శాంతిధామం నుండి ఆత్మలు మొట్టమొదట సుఖధామంలోకి వస్తాయి. పవిత్రాత్మలే వస్తారు. ఈ సమయంలో అందరూ పతితంగా ఉన్నారు. అందుకే రమ్మని గుర్తు చేసుకుంటారు. తండ్రి కూడా డ్రామా బంధనంలో ఉన్నారు. తండ్రి అంటారు, ఎప్పుడైతే అందరూ దుఃఖితులుగా అయిపోతారో, అప్పుడే నేను రావలసి ఉంటుంది. ఇది కలియుగ అంతిమము మరియు సత్యయుగము ఆది యొక్క సంగమము. వారు సంగమం వద్ద కుంభ మేళాను జరుపుతారు. అది నీటి సాగరము మరియు నదుల యొక్క మేళా. ఇది పరమపిత పరమాత్మ మరియు ఆత్మలమైన మా యొక్క మేళా అని మీరు అంటారు. బాబాకు తమ శరీరమైతే లేదు. తండ్రి అంటారు, పిల్లలూ, జ్ఞానాన్ని ఇవ్వడానికి నాకు తనువు తప్పకుండా కావాలి. లేదంటే ఎలా మాట్లాడను. అందుకే నేను వీరిని దత్తత తీసుకుంటాను. మీరు ఇప్పుడు ఈశ్వరుని సమ్ముఖంలోకి వచ్చారు - మేము ఈశ్వరుని పిల్లలము అని బాబా ద్వారా తెలుసుకుంటారు. ఇప్పుడు పరమపిత పరమాత్మ అడుగుతున్నారు, నేను ఎవరిలోకి రావాలి? ఎవరిలో ప్రవేశించాలి. తప్పకుండా నేను పతిత ప్రపంచంలోకి, పతిత శరీరంలోకి రావలసి ఉంటుంది. వీరంతా నల్లగా ఉన్నారు. తండ్రి అంటారు, మీరందరూ తెల్లగా ఉండేవారు, ఇప్పుడు నల్లగా అయిపోయారు. మీలోని ప్రతి ఒక్కరి పేరు - శ్యామసుందరుడు. ఇప్పుడు శ్యామంగా అయ్యారు. కృష్ణుడిని శ్యామసుందరుడు అని అంటారు. తప్పకుండా భారత్ మొదట సుందరంగా ఉండేది, బంగారు యుగంగా ఉండేది, ఫస్ట్ క్లాస్ ప్రకృతి ఉండేది. అక్కడ వికలాంగులు, కుంటివారు ఉండరు. కృష్ణుడు నంబరువన్ శ్యామసుందరుడు. శివబాబా ఈ బ్రహ్మ తనువును ఆధారంగా తీసుకుని వీరిని మరియు వీరితో పాటు పిల్లలైన మిమ్మల్ని శ్యామము నుండి సుందరంగా చేస్తున్నారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పిలక స్థానంలో ఉన్న బ్రాహ్మణులైన మనం అందరికన్నా ఉత్తములము, ఈ నషాలో ఉంటూ శ్రీమతంపై భారత్ ను శ్రేష్ఠాతి-శ్రేష్ఠంగా చేసే సేవ చేయాలి. ఆస్తికులుగా అవ్వాలి మరియు తయారుచేయాలి.

2. దేహ-అహంకారాన్ని విడిచిపెట్టి ఆత్మాభిమానులుగా అవ్వాలి. విచిత్రులు (అశరీరి) గా అయ్యేందుకు పూర్తి-పూర్తి పురుషార్థం చేయాలి.

వరదానము:- శ్రేష్ఠ పురుషార్థం ద్వారా ప్రతి శక్తిని మరియు గుణాన్ని అనుభవం చేసే అనుభవీ మూర్త భవ

అన్నింటికన్నా పెద్ద అథారిటీ అనుభవము. ఎలాగైతే, ఆత్మ శాంతి స్వరూపము, సుఖ స్వరూపము అని ఆలోచిస్తారో మరియు అంటారో - అలా ఒక్కొక్క గుణాన్ని మరియు శక్తిని అనుభూతి చేయండి మరియు

ఆ అనుభవాలలో నిమగ్నమైపోండి. శాంతి స్వరూపము అని అన్నప్పుడు, స్వరూపంలో స్వయానికి, ఇతరులకు శాంతి యొక్క అనుభూతి కలగాలి. శక్తులను వర్ణిస్తారు కానీ శక్తులు మరియు గుణాలు సమయానికి అనుభవంలోకి రావాలి. అనుభవీ మూర్తులుగా అవ్వడమే శ్రేష్ఠ పురుషార్థానికి గుర్తు. కనుక అనుభవాలను పెంచండి.

స్లోగన్:- సంపన్నత యొక్క అనుభూతి ద్వారా సంతుష్ట ఆత్మగా అయినట్లయితే అప్రాప్తి యొక్క నామ రూపాలు ఉండవు.